మల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ఘట్‌కేసర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ ఎపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ఘట్‌కేసర్,ఏప్రిల్4: మేడ్చల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సేవా కార్యక్రమాలు ప్రజలు మరిచిపోలేనివని మల్కజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు.ఘట్‌కేసర్‌లోని వరంగల్ ప్రధాన రహదారిపై మల్లారెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకుడు చామకూర భద్రారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. చలివేంద్రం ప్రారంభించి అక్కడి ప్రయాణికులకు మజ్జిగను అందించారు.

పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

- పట్టించుకోని అధికారులు
- నిత్యం రోడ్డుపై మురుగు..పరుగు
- దుర్వాసనతో కాలనీవాసుల అవస్థలు

హబ్సిగూడ రవీంద్రనగర్‌కాలనీలో పొంగిపొర్లుతున్న మ్యాన్‌హోల్

మ్యాన్‌హోల్ నుంచి వరదకాలువ ద్వారా చెరువులోకి వెళ్తున్న మురుగునీరు

ఉప్పల్, ఏప్రిల్ 4: రోడ్డుపై డ్రైనేజీనీరు పొంగి పొర్లుతుంది. నిత్యం మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో మురుగునీరు రోడ్డుపై పారుతుంది. హబ్సిగూడ రవీంద్రనగర్‌కాలనీలో నిత్యం ఇదేతంతు కొనసాగుతుంది. ఉదయం పాఠశాలకు, కార్యాలయాలకు వెళ్లేవారికి తిప్పలు తప్పడంలేదు. దీనికితోడు రోడ్డుపై వెళ్లేవారికి దుర్వాసన వస్తుండంతో ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లడంతోపాటు, మ్యాన్‌హోల్‌కు రంధ్రం చేసి, సమీపంలోని వరదనీటి కాలువ ద్వారా చెరువులోకి మురుగునీటిని పంపుతున్నారు. ఇటీవలే చెరువు సంరక్షణ చేపట్టాలని కోర్టు సైతం అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మార్పురావడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. మురుగునీరు సమీపంలోని చెరువులోకి చేరుతుండటంతో పరిసర ప్రాంతాల కాలనీవాసులకు దుర్గంధం వెదజల్లుతున్నది. మురుగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.ఫిర్యాదులు చేసిన శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కష్టపడి పనిచేద్దాం.. బీఆర్ఎస్ జెండాను ఎగురవేద్దాం

దుండిగల్, ఏప్రిల్ 4: బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, కష్టపడి పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిపై బీఆర్ఎస్ జెండా ఎగురవేద్దామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి హిల్‌కౌంటీలో బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్పొరేషన్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్లాలన్నారు. ఎంపీ అభ్యర్థి సైతం బీఆర్ఎస్‌కు చెందిన వారై ఉంటే అభివృద్ధి రెట్టింపు అవుతుందని ప్రజలకు వివరించాలన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నీటి సమస్యను తీర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కారు గుర్తుపై గెలిచి పార్టీ మారిన నాయకులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని, ఈ విషయంలో కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడవద్దని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు స్థానిక సమస్యలపై కనీస అవగాహన లేదన్నారు. గతంలో ఎంపీగా ఉన్న రేవంత్‌రెడ్డి ఇక్కడి ప్రజలకు చేసిందేమీలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా ప్రణాళికాబద్ధంగా ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం చేసి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలపించే విధంగా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు, వివిధ డివిజన్‌ల అధ్యక్షులు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులతోపాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జయంతిని జయప్రదం చేయండి

శామీర్‌పేట, ఏప్రిల్ 4 : బాబుజగ్జీవన్ రామ్ జయంతిని జయప్రదం చేయాలని దళితసేనా శామీర్‌పేట మండల అధ్యక్షుడు వజ్జెల మురళి ఓ ప్రకటనలో కోరారు. శామీర్‌పేటలోని జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జిల్లా స్థాయిలో అధికారికంగా శుక్రవారం ఉదయం 9:30గంటలకు జయంతిలో కలెక్టర్ పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించి దళితసేనా కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

రేపు వారాంతపు సంత వేలం పాట

కీసర, ఏప్రిల్ 4: కీసరలో ప్రతి సోమవారం వారాంతపు సంతలో కూరగాయాల మార్కెట్ వేలం రుసం వసూలు చేయడానికి గుత్తేదారును నియమించడానికి ఈనెల 6వ తేదీన పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గంగన్న తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు పంచాయతీ కార్యాలయంలో రూ.1000 చెల్లించి దరఖాస్తు ఫారాలను తీసుకోవాలన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.50వేల డిపాజిట్ చేయాలని అన్నారు.

వృద్ధుడు అదృశ్యం

ఇక్బాల్(ఫైల్)

జవహర్‌నగర్, ఏప్రిల్ 4: వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం... యాప్రాల్‌లోని సాయిఎన్‌క్లేవ్ ప్రాంతంలో మహ్మద్ ఇక్బాల్ కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నారు. మార్చి 31నఇంటి నుంచి బయటకు వెళ్లిన ఇక్బాల్ (70) ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఇక్బాల్‌కు ఫిట్స్‌తో కింది పడిపోతుంటాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'సంస్కృతి'లో టెక్నాలజీ 2024 అవగాహన సదస్సు

సంస్కృతి కళాశాలలో సదస్సును ప్రారంభిస్తున్న వాల్మీకి ఎడ్యూకేషన్ ప్రతినిధి

ఘట్‌కేసర్,ఏప్రిల్4: సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం టెక్నాలజీ 2024పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం విద్యార్థులకు ఐరోపాలో ఉన్నత విద్య,ఉద్యోగ అవకాశాలపై సమగ్ర మార్గదర్శకత్వం అందించాలన్న లక్ష్యంతో వాల్మికి ఫారిన్ ఎడ్యూకేషన్ సర్వీసెస్ సహకారంతో ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్టడీస్ సెంటర్ గౌరవ సంచాలకుడు డోవిల్ జోడెనైట్,లిథువేనియాలోని విల్నియస్‌టెక్ విశ్వవిద్యాల అసోసియేట్ ప్రొఫెసర్ జూలియస్ క్రిస్కెవిసియస్ ఈసదస్సుకు హాజరైయ్యారు. విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్‌ఆఫ్‌ఇన్‌ఇనిస్టిట్యూట్స్ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఉదయ్ కిరణ్,ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నీలంసింగ్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి చేయూత


నూనెముంతల రాజుగౌడ్‌కు చెక్కును అందిస్తున్న మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ సభ్యులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 4: ఓ దినపత్రికలో విలేకరిగా పని చేస్తున్న నూనెముంతల రాజుగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి జర్నలిస్టులు సహాయసహకారాలు అందేలా కృషి చేసిరాజుగౌడ్‌కు వైద్య చికిత్స నిమిత్తం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) ఆధ్వర్యంలో బాధితుడు రాజుగౌడ్‌కు రూ. 14500 చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.బాలరాజు, వై.విశాల్ మాట్లాడుతూ రాజుగౌడ్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు సునీల్ రెడ్డి, రవియాదవ్, మనోహర్, లవకుమార్, శివకుమార్, శ్రీకాంత్, చావా శంకర్, పవన్, సంగమేశ్వర్ ఉన్నారు.

అనారోగ్య బాధితురాలికి ఎమ్మెల్యే పరామర్శ


ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బండారి

ఉప్పల్, ఏప్రిల్ 4: ప్రజల ఆరోగ్య సంరక్షణకు తనవంతు తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

నాచారం ఎర్రగుంటకు చెందిన అశోక్ తల్లి నాచారంలోని ఓ దవాఖానలో అనారోగ్యంతో చికిత్స పొంతుదున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం దవాఖానకు వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకుని, పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారం డివిజన్ పరిధి, చంద్రగిరినగర్‌లో గురువారం జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వివేకానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

PUBLIC NOTICE

It is hereby informed that to all the general public that my client **Mamindla Ramesh**, S/o. Mamindla Chandramouli, entered into an Agreement of Sale for purchase of House bearing No. 3-102/1, Plot No. 144, in Sy. No. 1206, admeasuring 200 Sq. Yards, within a plinth area of 228.60 Sq. feet's., situated at Dommarapochampally Village, Dundigal Gandimysamma Mandal, Medchal Malkajgiri District, from the original owner Rajashekar Dandamudi, R/o. 5-5-35/m113, Mythrinagar, Kukatpally, Hyderabad. The general public are hereby informed to lodge claim or objections if any with regard to the above mentioned property to the under signed within a period of 3 days from the date of publication of this notice.

M/s. R. VENKAT DAS,
Advocates,
O/o. Flat No. 203, 2nd Floor, D. No 1-424 to 426, Sai Plaza, Union Bank of India Building, Mettuguda, Secunderabad – 500017. **Cell No. 8142545346**

పారిశుధ్య అధికారుల వినూత్న అవగాహన

హలీం కూపన్లు అందజేస్తున్న డీఈ చందనా చౌహాన్

ఉప్పల్, ఏప్రిల్ 4 : పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ఉప్పల్ మున్సిపల్ అధికారులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా స్వచ్ఛ ఆటోకు చెత్తను అందజేస్తున్న కుటుంబాల పిల్లలకు ఫిస్తా హౌజ్ వారి హలీం కూపన్లను గురువారం అందజేశారు. ఈమేరకు స్వచ్ఛతపై ఉప్పల్ ఆదర్శనగర్, బీరప్పగడ్డ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్ డీఈ చందన చౌహాన్ మాట్లాడుతూ స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికి అవగాహన పెంచడంతోపాటు, చిన్నారులకు బాధ్యతలను తెలియజేసేవిధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. భావిభారత పౌరులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ, వారికి హలీం కూపన్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్, ఎస్ఎఫ్ఏ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన

మందులు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి, వైద్యులు.

శామీర్‌పేట, ఏప్రిల్ 4: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలియాబాద్ మాజీ సర్పంచ్, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి సూచించారు. మెడిసిటీ దవాకాన ఆధ్వర్యంలో అలియాబాద్ గ్రామ పంచాయతీ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 128 మందికి షుగర్, బీపీ, కంటి, చెవి, ముక్కు, గొంతు, థైరాయిడ్, గర్భసంచి సంబంధించిన సమస్యలు, ఊపిరిగిత్తుల సమస్యలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 54 మందికి వివిధ కారణాల వల్ల దవాఖానకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రవీణ్, వంశీ, కార్తీక్, కీర్తి, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

చోరీకి గురైన సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

బాధితులకు సెల్‌ఫోన్లను అందజేసిన కుషాయిగూడ పోలీసులు

చర్లపల్లి, ఏప్రిల్ 4: చోరీకి గురైన సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకరం.. కొద్ది కాలం క్రితం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నివాసముండే స్థానికులు చోరీకి గురైన సెల్‌ఫోన్లపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు వచ్చాయి. దీంతో బాధితుల సెల్‌ఫోన్ల ఐఎంఈఐ నంబర్,సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రాకింగ్ పెట్టి సెల్‌ఫోన్లను గుర్తించారు. సుమారు రూ.4లక్షల విలువ చేసే 20 సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు గురువారం పోలీసులు అందజేశారు. తమ సెల్‌ఫోన్లను పోలీసులు అందించడంతో బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF HON'BLE PRINICIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT :: MALAKAJGIRI
S.O.P.No.6 of 2024

Between:
S.Narshing Rao @ Others ... Petitioners
And
All Concenrd ... Respondents

PUBLIC NOTICE

General Public are hereby notified that my Clients S. Narshing Rao @ Others has filed above Suit for Succession declaring him as Legal Heir in respect of his Father Late Sri Sangam Ailaiah.
That the above case is posted for hearing on **12/04/2024** and any body having any objection for declaring the Petitioner herein as Legal heir of Late Sri Sangam Ailaiah. may represent their case before the Hon'ble Court on the above date of hearing failing which, the matter will be decided and no Objections of whatsoever nature will be entertained thereafter.
// By Order of Hon,ble Court //
Sd/-
A.S.Shanker Goud, Advocate
Plot No.9 Lothukunta, Main Road, Alwal,Secunderabad-15
Mobile No.**7672018397**

ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగలు అరెస్టు

బంగారాన్ని స్వాధీన చేసుకున్న పోలీసులు

ఇద్దరు నిందితులు అరెస్టు చేసిన పోలీసులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 4: ఇంటి తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డ ఇద్దరు దొంగలను నేరేడ్‌మెట్ పోలీసులు అరెస్టు చేశారు. ఈసంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం.. ఖానాజిగూడ శివనగర్‌కు చెందిన బోగిని నవీన్ ఆటో డ్రైవర్‌గా చేస్తుంటాడు. ఖానాజిగూడ ఇందిరానగర్‌కు చెందిన కండాల మహేశ్ సెంట్రింగ్ పనిచేస్తుంటాడు. గతనెల 29న సంతోషిమానగర్‌లో ఇంటి తాళం పగులగొట్టి దొంగతనం జరిగినట్టు కేసు నమోదైంది. ఇంటియజమాని ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకున్నారు. నేరేడ్‌మెట్ పోలీసులు విచారిస్తుండగా గురువారం భవన్స్ కళాశాల సమీపంలో ఇద్దరు అనుమానాస్పదంగా వెళుతున్నారు. పోలీసులు వారిని తనిఖీ చేసి విచారించగా తప్పించుకునే ప్రయత్నం చేశారు.

దీంతో వెంటనే వారిని పోలీస్‌స్టేషన్ తరలించి విచారించగా ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు నిందితులవద్దనుంచి రూ. 13లక్షల విలువచేసే బంగారు, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఐ తెలిపారు.

క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలి

విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత

మేడ్చల్, ఏప్రిల్ 4 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం వార్షిక క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి ఉన్న క్రీడారంగంపై విద్యార్థులు రాణించేందుకు కృషి చేయాలన్నారు. ఆటల ద్వారా కూడా ఉన్నత భవిష్యత్‌ను సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. అంతేగాకుండా మానసిక, శారీరక ఆరోగ్యం ఆటల ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఈ ఏడాది వివిధ క్రీడా అంశాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీజేవీ రత్నకుమార్, అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, ఏవో అనురాగ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అధ్యాపకులు డాక్టర్ భాస్కర్ రెడ్డి, డీన్ లక్ష్మీదేవి, పీఆర్వో రవిసుధాకర్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా నీటిని తరలిస్తే కఠిన చర్యలు

అల్లాపూర్, ఏప్రిల్ 4: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాముని చెరువు పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా బోర్లు వేసి అపరిశుభ్రమైన నీటిని తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నీటి ఎద్దడితో సఫ్దార్‌నగర్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను బుధవారం ఎమ్మెల్యే స్వయంగా వీధివీధి తిరుగుతూ.. నిబంధనలకు విరుద్ధంగా వేసిన బోర్లను పరిశీలించి అక్రమాలకు అడ్డుకట్ట వేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం కూకట్‌పల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణతో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు పరిశీలించారు. కాముని చెరువులో వాల్టా యాక్ట్‌కు విరుద్ధంగా వెలసిన బోర్లను జేసీబీతో ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు తమ కేమీ పట్టనట్లు వ్యవహరించడమేంటని అధికారుల తీరు పట్ల ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీదట ఎవరైనా అక్రమ నీటి దందాకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.

కాముని చెరువు పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA
GWOP NO. 27 OF 2024

BETWEEN:
Lingampally Sandya Rani, Mother and Guardian of : Lingampally Vaishnav, S/o. Late L.Sridhar, Lingampally Gowtham Sai, S/o. Late L.Sridhar. ...Petitioner
AND
All Concerned ...Respondent
To
All Concerned ...Respondent

NOTICE

That the above named petitioner has filed the above said GWOP to permit the petitioner to sell the petition schedule property bearing H.No. 5-1-131 on Plot bearing No. 117 in Survey No. 58, admeasuring 66.00 Sq.yds. undivided out of 132 Sq.yds., situated at Annapurna Colony, Meerpet, under GHMC Kapra Circle, Uppal Mandal, Rangareddy District. Present (Medchal-Malkajgiri District) to execute Sale Deed on behalf of the Minor Children and the said matter is posted on 12-04-2024 for your appearance. If any person/s claiming or interested, then they may appear before this Hon'ble Court on the above said date at 10.30 a.m. either in person or through the counsel, failing which the matter will be decided in your absence as per law.
//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- **Md. AFZAL BEEYABANI,**
Md. HABEEB, SAMEENA BANU, Advocates
Cell: 9010400011.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు

బస్తీ ప్రణాళిక కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 4:బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని మల్కాజిగిరి జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ పరిధిలో గురువారం బస్తీ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ ఆటోలనే చెత్తను వేయాలన్నారు. కొన్ని చోట్ల ఇష్టారీతిన రోడ్లపై చెత్త వేస్తున్నారని అన్నారు. తరచూ చెత్త వేసే ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘాలు, డీఈఈ మాధవి, శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, యాదగిరి, ఎస్ జె రాములు, గిరి, వెంకటేశ్, ఎస్ఎఫ్ఏఎస్ శాంతిష తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి.. మల్కాజిగిరికి చేసిందేమీలేదు

- బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 4 : మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఇక్కడి ప్రజలకు చేసిందేమీలేదని.. కనీసం ఎంపీ నిధులను కూడా తీసుకుని అభివృద్ధి చేసింది లేదని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కూకట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని.. పేదలందరికీ సంక్షేమ పథకాలు... కాలనీ, బస్తీలకు అభివృద్ధి ఫలాలు చేరాయన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ నగరంగా తీర్చిదిద్దారని, ఐటీ రంగంలో హైదరాబాద్‌కు ప్రపంచ ఖ్యాతిని తీసుకొచ్చారన్నారు. ఉచిత విద్యుత్, ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో రైతాంగాన్ని ఆదుకున్నారని తెలిపారు. మూడు నెలల్లోనే రాష్ట్రంలో రైతులు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ నేతలకు పాలన చేతగాక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ బరిలో నిలిచిన ఈటల రాజేందర్, సునీతా మహేందర్‌రెడ్డిలు స్థానికంగా ఉండరని.. మల్కాజిగిరి ప్రాంత ప్రజల కష్టాలు వారికి తెలియన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన నేటి సీఎం రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినబడాలంటే బీఆర్ఎస్‌ను ఆదరించాలని ప్రజలను కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT AND SESSIONS JUDGE-CUM-MSJ-CUM-ADDL FAMILY COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA
GWOP NO. 26 OF 2024

BETWEEN:
Mithlesh Kumar, Father and Guardian of : Yuv